క్లుప్తంగా

‘షీ టీమ్స్’కు ఫిర్యాదు చేయాలంటే..

రాయదుర్గం: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మహిళలు షీటీమ్స్‌కు ఫిర్యాదు చేయాలంటే ఈ కింది నంబర్లకు వాట్సప్ ద్వారా, ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

- సైబరాబాద్ షీ టీమ్స్ నంబర్.. 9490617444
- బాలానగర్: 9490617349
- ఐటీకారిడార్: 9490617352
- మాదాపూర్:8333993519
- కూకట్‌పల్లి: 9493626811
- జగద్గిరిగుట్ట: 9493624561
- మియాపూర్: 9491051421
- పేట్ బషీరాబాద్: 7901114137
- శంషాబాద్: 9490617354
- డయల్ 100కు కూడా చేయవచ్చు.

‘సండే ఈవినింగ్ టాక్’

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం ‘సండే ఈవినింగ్ టాక్’ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు ‘మీ అండ్ మై మైండ్ ఆర్ట్ ఆఫ్ సెల్ఫ్ టాక్’ అనే అంశంపై న్యూఢిల్లీకి చెందిన ఇంజనీర్ ఆకాంక్ష టికూ ప్రత్యేక ఉపన్యాసం ఇస్తారు.మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040–23001234లో సంప్రదించవచ్చు.

జలమండలి అధికారుల వివరాలు...


హఫీజ్‌పేట్ : హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి శేరిలింగంపల్లి డివిజన్‌లో మంచినీటి, సివరేజ్ సమస్యలు ఉంటే కింద అధికారులకు తెలియజేయవచ్చు
శేరిలింగంపల్లి డివిజన్ జనరల్ మేనేజర్ రాజశేఖర్ : 9989989535
మాదాపూర్ సబ్ డివిజన్ :
పీ.జె. శ్రీనారాయణ (డీజీఎం, మాదాపూర్) : 9989988850
బి. యాదయ్య (మేనేజర్, మాదాపూర్) : 9154297400
నరేందర్‌రెడ్డి (మేనేజర్, గచ్చిబౌలి) : 7331185784
అభిషేక్ (మేనేజర్, నల్లగండ్ల) : 9154867438
సందీప్ కుమార్ (మేనేజర్, కొండాపూర్) : 9550731232
విక్రమ్ రెడ్డి (మేనేజర్, జోయన్స్) : 8096477465
చందానగర్ సబ్ డివిజన్ :
టి. నాగప్రియ (డీజీఎం, మియాపూర్) : 9989996001
వి. సాయిచరిత (మేనేజర్, మియాపూర్) : 9154866702
ఎస్‌వీఎస్ సుబ్రమణ్యం రాజు (మేనేజర్, చందానగర్) : 9989989045
వై.సునీత (మేనేజర్, దీప్తిశ్రీనగర్) : 9154867431
పూర్ణేశ్వరి(మేనేజర్, హఫీజ్‌పేట్) : 7331185747
ఆర్సీపురం సబ్ డివిజన్ :
శివ కృష్ణ (డీజీఎం) : 7337350848
ఎం.జనార్దన్ (మేనేజర్, ఆర్సీపురం) : 9989991590
వి.ప్రవీణ్‌కుమార్ (మేనేజర్, పటాన్‌చెరు) : 8790011977
మంచినీటి ట్యాంకర్ కోసం : 155313

రైల్వే సమాచారం

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే స్టేషన్ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్, ఫలక్‌నామాలకు వెళ్లే ఎంఎంటీఎస్ రైళ్ల వేళలు ఇలా వున్నాయి.
నాంపల్లి వైపు వెళ్లే ఎంఎంటీఎస్ రైళ్లు--
ఉదయం: 6:40, 7:40, 8:10, 9:15, 10:15, 11:10 , 11:55
మధ్యాహ్నం: 12:50, 13:20, 14:25, 15:20
సాయంత్రం: 16:10, 17:55
రాత్రి: 18:55, 20:05, 21:25
సికింద్రాబాద్ వరకు-- రాత్రి 22:50, 23:25
ఫలక్‌నామా వైపు వెళ్లే ఎంఎంటీఎస్ రైళ్లు--
ఉదయం: 5:50, 6:30, 6:50, 8:25, 9:05, 9:31,10:05, 11:20 , 11:40.
మధ్యాహ్నం: 12:40, 13:25, 14:40, 14:55,15:10
సాయంత్రం: 16:35, 17:10, 17:30, 18:00,18:35
రాత్రి: 19:10, 19:55, 21:00, 21.15, 21:45.

పర్సు అందజేత

పటాన్‌చెరుటౌన్: రోడ్డుపై దొరికిన పర్సును అందులో ఆధారాల ద్వారా గుర్తించి సంబంధిత వ్యక్తికి అందజేశారు. పటాన్‌చెరు ఏఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన శ్రీనివాస్ గురువారం రాత్రి ఇస్నాపూర్ నుంచి పటాన్‌చెరు వైపు వస్తూ తన పర్సును పోగొట్టుకున్నాడు. నైట్ డ్యూటీలో ఉన్న పోలీసులకు ఆ పర్సు దొరికింది. అందులో వివరాల ఆధారంగా బాధితుడు శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పర్సు తీసుకొని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.


శ్రీనివాస్‌కు పర్సు అందజేస్తున్న ఏఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్

లక్ష్యం..రూ.245 కోట్లు.. వసూలు రూ.207 కోట్లు

గత ఏడాదికన్నా అధికంగా నేడు రూ.20 కోట్లు వసూలు


శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయం

శేరిలింగంపల్లి: ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లలో ఏటా జీహెచ్ఎంసీ పరిధిలో ముందుండే ప్రాంతాలలో శేరిలింగంపల్లి సర్కిల్ ఒకటి. మరో 15 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండడంతో లక్ష్యసాధనకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు లక్ష్యం రూ.245 కోట్లుగా నిర్దేశించారు. అయితే ఇప్పటికి రూ.207.96 కోట్లు వసూలు కావడం విశేషం. అదే ఊపుతో లక్ష్యసాధనకు అధికార యంత్రాంగం పని చేస్తోంది. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్‌లతో పాటు భారతీనగర్ డివిజన్ పరిధిలోని భెల్ ఎంఐజీ కాలనీ ఉంటాయి. వీటి పరిధిలో వసూలు చేయాల్సి ఉంటుంది. ఇక మిగిలిన 15 రోజుల్లో లక్ష్యాన్ని చేరుకోవడానికి కసరత్తు చేస్తున్నారు.

సర్కిల్ పరిధిలో అసెస్‌మెంట్ల వివరాలు..

- శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో నాన్ రెసిడెన్షియల్ భవనాలు 13,041 ఉండగా 10,536 అసెస్‌మెంట్ల ద్వారా రూ.111.41 కోట్లు వసూలయ్యాయి.
- రెసిడెన్షియల్ అసెస్‌మెంట్లు 83,215 సర్కిల్ పరిధిలో ఉండగా 65,220 అసెస్‌మెంట్ల ద్వారా రూ.80.22 కోట్ల ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు అయింది.
- గత ఏడాది మార్చి 31 వరకు రూ.187.40 కోట్లు వసూలు కాగా ఇప్పటికే అధిగమించి అదనంగా రూ. 20 కోట్ల పైగా వసూలు చేశారు.
- ప్రాపర్టీ ట్యాక్స్ వసూలుకు సర్కిల్ పరిధిలో 8 ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశారు.
- ఇప్పటికే బిల్ కలెక్టర్ వారీగా అత్యధిక బకాయిలు ఉన్న వారిని గుర్తించి రెడ్ నోటీసులు ఇవ్వడంతో పాటు ట్యాక్స్ వసూలు చేసేందుకు ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ప్రతి భవన యజమాని ప్రాపర్టీ ట్యాక్స్‌ను సకాలంలో చెల్లించి అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి. ఆస్తిపన్ను వసూలుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. సర్కిల్ కార్యాలయంలోని సిటిజన్ సర్వీస్ సెంటర్‌లో చెల్లించవచ్చు. అదే విధంగా ఆన్‌లైన్‌తో పాటు ఆయా ప్రాంతాల బిల్ కలెక్టర్లకు కూడా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించి సహకరించాలి. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి లక్ష్యాలను నిర్దేశించడంతో సత్ఫలితాలు వస్తున్నాయి.

– టి.వెంకన్న, డిప్యూటీ కమిషనర్, శేరిలింగంపల్లి సర్కిల్

మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి


కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి తదితరులు

ఆల్విన్‌కాలనీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ ఫంక్షన్ హాలులో కార్పొరేటర్ రోజాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన వేడుకల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ కార్పొరేటర్ రంగారావు, వివేకానందనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు ఆంజనేయులు, మోజెస్, చంద్రమోహన్ సాగర్, విద్యాసాగర్, నరసమ్మ, కవిత పాల్గొన్నారు.

ఎంపీపీ తనయుడిపై కేసు నమోదు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అమీన్‌పూర్ ఎంపీపీ తనయుడిపై కేసు నమోదైంది. బాధితురాలు రామచంద్రాపురం పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం...రామచంద్రాపురం పట్టణానికి చెందిన ఓ యువతి పటాన్‌చెరు మండలంలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసింది. ఆ కాలేజీలో చదువుకునే సమయంలో అధికార పార్టీకి చెందిన అమీన్‌పూర్ ఎంపీపీ రెండో కుమారుడు ఈర్ల ప్రశాంత్‌తో స్నేహం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. ఆరేళ్లుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. ఇద్దరూ ఎంతో సన్నిహితంగా ఉండేవారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రశాంత్ ఆ యువతిని దూరం చేసే ప్రయత్నం చేయడం మొదలుపెట్టాడు. అంతేకాకుండా ఈనెల 17వ తేదీన మరో అమ్మాయితో నిశ్చితార్థానికి రెడీ అయిన విషయం తెలిసింది. దీంతో ఆ యువతి గురువారం ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను పటాన్‌చెరులోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తనను ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన ప్రశాంత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ప్రశాంత్‌పై అత్యాచారం, చీటింగ్‌తో పాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

యూజీ అడ్మిషన్ల దరఖాస్తు గడువు పొడిగింపు

రాయదుర్గం: మనూలో కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ)–2023 ద్వారా వివిధ అండర్ గ్రాడ్యుయేట్ రెగ్యులర్ మోడ్ కోర్సులలో ఆన్‌లైన్ అడ్మిషన్లు అందిస్తోందని ‘మనూ’ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వనజ తెలిపారు. దరఖాస్తుల సమర్పణ గడువును ఈనెల 30వ తేదీవరకు పొడిగించామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2023–24 నుంచి నాలుగు సంవత్సరాల యూజీ హానర్స్, రీసెర్చ్ ప్రోగ్రాంలు బీఏ, బీకామ్, బీఎస్సీ కోర్సులతో పాటు మల్టీ డిసిప్లినరీ మోడల్‌లో ప్రారంభిస్తోందన్నారు. యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ అప్లికేషన్ అందుబాటులో ఉంటుందన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం

మియాపూర్: సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎన్‌క్లేవ్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే గాంధీని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలుతామని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు కాట్రగడ్డ సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు రామరాజు, జనరల్ సెక్రటరీ వర్మ, ఉపాధ్యక్షులు రమణారెడ్డి, జాయింట్ సెక్రటరీ సుధీర్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ అశోక్‌రెడ్డి, సభ్యులు ఉన్నారు.

ఫ్రాడ్ అనలిటిక్స్‌పై 31న గీతంలో వర్క్‌షాప్

పటాన్‌చెరు టౌన్: గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అకౌంటింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 31న ‘ఫ్రాడ్ అనలిటిక్స్ అండ్ ఫోరెన్సిక్ అకౌంటింగ్’ పై ఒకరోజు ఆన్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు అకౌంటింగ్ విభాగాధిపతి డాక్టర్ గుత్తి ప్రసాద్ శుక్రవారం తెలిపారు. అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఐఎస్‌ఓసీ)తో కలిసి దీనిని నిర్వహిస్తున్నామన్నారు. సంస్థల్లో జరిగే మోసాలు, వాటికి గల కారణాలు, పర్యవసానాలను అర్థం చేసుకోవడం, ఫోరెన్సిక్ అకౌంటింగ్ పద్ధతులు, మోసం జరిగినప్పుడు ఫోరెన్సిక్ అకౌంటింగ్‌ను ఎలా వినియోగించాలి అనే అంశాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. అమెరికాలోని డెలాయిట్ ఫోరెన్సిక్ మేనేజర్ ఆశిష్ అగర్వాల్, భారత చార్టర్డ్ అకౌంట్స్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన సతీష్ అడ్డా, ఢిల్లీ క్రైస్ట్ విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ అభిషేక్ మహేశ్వరి, సాఫ్ట్‌వేర్ కన్సల్టెంట్–డేటా అనలిస్ట్ జ్యోతి రంజన్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు డాక్టర్ బి.రమేష్–98496 25937, డాక్టర్ చంద్రభానుదాస్ 99380 78219లను సంప్రదించాలన్నారు.

మంచినీటి సరఫరా సమయాన్ని పెంచాలి


ఎండి దానకిశోర్‌తో సమావేశమైన ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: వేసవి దృష్ట్యా మంచి నీటి సరఫరా సమయాన్ని పెంచాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు ఎండి దానకిశోర్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జలమండలి ప్రధాన కార్యాలయంలో దానకిశోర్‌ను కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నీటి సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. శరవేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి సరఫరా పెంచి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. అసంపూర్తిగా ఉన్న పైపులైన్ నిర్మాణ పనులు, కొన్ని చోట్ల డ్రైనేజీ సమస్యలకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

ఉత్తమ వర్క్ ప్లేస్‌గా సింక్రొనీ...

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ ఆర్థిక సేవల కంపెనీ సింక్రోనీకి ఉత్తమ పని ప్రదేశంగా గుర్తింపు లభించింది. మాదాపూర్‌లో కార్యాలయం కలిగి ఉన్న సంస్థ నగర ప్రతినిధులు ఈ విషయం తెలిపారు. ‘ఇండియాస్ బెస్ట్ వర్క్‌ప్లేసెస్ బిల్డింగ్ ఏ కల్చర్ ఆఫ్ ఇన్నోవేషన్ బై ఆల్ 2023’ పేరిట నిర్వహించిన ఎంపిక కార్యక్రమంలో టాప్ 50 కంపెనీలకు ర్యాంకింగ్‌లు అందించగా ఆవిష్కరణలపరంగా భారతదేశపు అత్యుత్తమ కార్యక్షేత్రంగా తాము నిలిచామన్నారు. సిబ్బంది నియామకంలో సమతుల్యత, సామాజిక బాధ్యతలకు అనుగుణంగా తమ కంపెనీలో ప్రస్తుతం 50% మహిళా ఉద్యోగులతో పాటుగా 105 మంది దివ్యాంగులు, 50కు పైగా సీనియర్స్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారని వివరించారు.

వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

పటాన్‌చెరు: పటాన్‌చెరు మండలం చిట్కుల్‌లో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, గూడెం మధుసూదన్‌రెడ్డి, నగేష్, ఎంపీటీసీ మంజుల శ్రీశైలం, మాధవి నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

21న ‘మనూ’లో ప్రత్యేక ఉపన్యాసం

రాయదుర్గం: మనూలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్షియన్, సెంట్రల్ ఏషియన్ స్టడీస్ (డీపీ అండ్ సీఏఎస్) సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని ఈనెల 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని డీపీ అండ్ సీఏఎస్ హెడ్ డాక్టర్ సయ్యద్ అస్మత్ జహన్ తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో కెనడాకు చెందిన ప్రముఖ పర్షియన్ స్కాలర్ డాక్టర్ సయ్యద్ తగీ ఆబిద్ ఉపన్యసిస్తారు.

దేవాలయాల వార్షికోత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని హెచ్ఎంటీ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, వందనాపురి కాలనీలోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయాల వార్షికోత్సవాల్లో శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భగవంతుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే ధ్యేయం

కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్ పరిధిలో ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం శాంతినగర్ కాలనీలో అంతర్గత డ్రైనేజీ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే సహకారంతో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్–4లోని కె.కె. రెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే శిబిరంలో డా.మల్లికార్జునరెడ్డి ఆస్తమా, పిల్లికూతలు, అలర్జీ, బ్రాంకైటీస్, న్యూమోనియా, టీ.బీ ,హెచ్ఐవి, లంగ్ క్యాన్సర్, గురక వంటి వ్యాధులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. పరిసరప్రాంతవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయొచ్చు..

గచ్చిబౌలి: సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆటో వాలాలు నిబంధనలు అతిక్రమించినా, వేధింపులకు పాల్పడినా సెల్ ఫోన్ నంబర్ 8500411111 ఫిర్యాదు చేయవచ్చు.

- ఎక్కువ చార్జీలు డిమాండ్ చేయడం, కెపాసిటీ కంటె ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించడం, అధిక సంఖ్యలో స్కూల్ పిల్లలను తీసుకెళ్లడం, ఆటో డ్రైవర్లు వేధింపులకు పాల్పడటం, మల్టీ హారన్ వేయడం, డ్రైవర్ పక్కన మరొకరు కూర్చోవడం, లౌడ్ స్పీకర్లు పెడితే ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు. నిబంధనలు ఎక్కడ, ఎప్పుడు అతిక్రమించారో వివరిస్తూ ఫొటోలు, వీడియోలు వాట్సాప్‌లో పంపవచ్చు.

నిత్యావసరాలు పంపిణీ

జిన్నారం(పటాన్‌చెరు): మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం ఆమె బట్టలు, సబ్బులు, ఆయిల్ తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు తలల పాముల విక్రయ ముఠా అరెస్ట్


పోలీసుల అదుపులో ఉన్న రెండు తలలపాముల విక్రయ ముఠా ఇదే

రామచంద్రాపురం (పటాన్‌చెరు): రెండు తలల పాములను విక్రయిస్తున్న ఓ ముఠాను రామచంద్రాపురం, ఎస్‌ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రెండు పాములు, రూ.1,90,000, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మియాపూర్ ఏసీపీ నరసింహారావు, సంగారెడ్డి డీఎఫ్ఓ శ్రీధర్‌రావులు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన మాణిక్‌రెడ్డి రామచంద్రాపురంలోని జ్యోతినగర్‌లో నివాసముంటున్నాడు. మాణిక్‌రెడ్డి అద్దెకు కార్లు తిప్పుతుండగా, ఏపీలోని చిత్తూరు జిల్లాకు చెందిన చంద్రశేఖర్‌తో స్నేహం ఏర్పడింది. మాణిక్‌రెడ్డి రెండుతలల పాము గురించి తెలుసుకొని వాటిని విక్రయిస్తే పెద్దఎత్తున డబ్బు వస్తుందని భావించాడు. ఆ క్రమంలో చంద్రశేఖర్‌తో రెండు తలల పాము గురించి మాట్లాడాడు. రెండు తలల పాములు తీసుకొస్తే డబ్బులు ఇస్తానని చెప్పి రూ.3 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. చంద్రశేఖర్, నవీన్, భాస్కర్‌లు నల్లమల అటవీ ప్రాంతం నుంచి రెండు తలల పాములు రెండింటిని తీసుకొని మాణిక్‌రెడ్డి ఇంటికి ఈనెల 15వ తేదీన వచ్చారు. వీటిని విక్రయించేందుకు మాణిక్‌రెడ్డి కర్ణాటకకు చెందిన ఓ ముఠాతో సంప్రదింపులు చేశాడు. గురువారం చంద్రశేఖర్‌కు డబ్బు ఇస్తానని చెప్పి మాణిక్‌రెడ్డి ఇంటికి పిలిచాడు. అదే సమయంలో పాములను కొనుగోలు చేసేందుకు కర్ణాటక నుంచి పలువురు వచ్చారు. కచ్చితమైన సమాచారం రావడంతో రామచంద్రాపురం పోలీసులు, మాదాపూర్ ఎస్‌ఓటీ పోలీసులు మాణిక్ రెడ్డి ఇంటిపై దాడి చేశారు. మాణిక్‌రెడ్డితో పాటు చిత్తూరు జిల్లాకు చెందిన చంద్రశేఖర్, నవీన్, భాస్కర్, కర్ణాటకకు చెందిన ఎండీ బాషా, రాఘవేందర్, రమేష్, షేక్ సికిందర్, విజయ్‌కుమార్‌లను అదుపులోకి తీసుకున్నారు. రెండుపాములను అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఈ కేసుతో సంబంధమున్న మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఈ సమావేశంలో సీఐ సంజయ్‌కుమార్, ఎస్‌ఓటి సీఐ శివశంకర్, అటవీశాఖ రేంజర్ వీరేంద్రబాబు, ఎస్ఐ శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలతో పాములకు ముప్పు

మూఢ నమ్మకాలతో రెండు తలకాయల పాము జాతి అంతరించిపోతుందని డీఎఫ్ఓ శ్రీధర్‌రావు తెలిపారు. రెండు తలల పామును ఇంట్లో పెట్టుకుంటే తక్కువ సమయంలో ధనవంతులు అవుతారన్న మూఢనమ్మకం అనేకమందికి ఉందన్నారు. గుప్త నిధులను గుర్తించడంలో రెండు తలల పాము ఉపయోగపడుతుందన్న మూఢనమ్మకంతో వీటి క్రయ విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ఇది సరైనది కాదని, వీటిని విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

పంచాంగం ఆవిష్కరణ



సాక్షి, సిటీబ్యూరో: కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన శోభాకృత్ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని శుక్రవారం రాంపల్లిలో శ్రీ చక్ర పీఠాధిపతి యలమంచి శ్రీధర్ శర్మ ఆవిష్కరించారు. బాచుపల్లిలోని పూజిత ఎన్‌క్లేవ్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీధర్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ఎస్ చైర్మన్ చక్కిలం సుధాకర్, వెస్ట్ జోన్ సమైఖ్య ప్రధాన సలహాదారులు మంత్రి ప్రగడ సత్యనారాయణ, కామాక్షి సంఘం అధ్యక్షులు పీ.శంకర్, కార్యదర్శి ఎస్.వి.ఎల్ నరసింహారావు గాయత్రి బ్రాహ్మణ అసోసియేషన్ నుంచి పీఆర్‌కే మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన ప్రతినిధులకు, బ్రాహ్మణ సభ్యులకు ఉచితంగా పంచాంగాలను అందించారు.

మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారంరాత్రి భారతినగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో ఉర్సు ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, బూరుగడ్డ నగేష్, పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రుడి కల్యాణోత్సవం

జిన్నారం(పటాన్‌చెరు): భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివార్ల కల్యాణోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ఈఓ శశిధర్, పర్యవేక్షకుడు సోమయ్య ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకువచ్చారు.ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అగ్నిగుండాల్లో నడిచి మొక్కులు తీర్చుకున్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కల్యాణానికి హాజరయ్యారు.